మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

సోమవారం 27 నవంబరు 2023 పేజీలు 8


# బిజెపితోనే రామరాజ్యం



- మిథున్‌ను గెలిపిస్తే అయోధ్య రామదర్శనం
- ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి అధిత్యనాథ్



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేస్తున్న బిజెపి అభ్యర్థులను గెలిపిస్తే అయోధ్య రామదర్శనం ఉంటుందని బిజెపితోనే రామరాజ్యం ఏర్పడుతుందని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి అధిత్యనాథ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర కళాశాల మైదానంలో నిర్వహించిన బహిరంగ సభలో యోగి మాట్లాడారు. బిజెపి అభ్యర్థి ఎపి మిథున్ రెడ్డిని గెలిపించి అయోధ్య రామ దర్శనం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వడంలో ఘోరంగా విఫలం అయింది అన్నారు. జరగబోయే ఎన్నికల్లో పోటీచేస్తున్న టిఆర్‌యస్, యంఐయం, కాంగ్రెస్ పార్టీలు ఒకే గూటి పక్షులు అని విమర్శించారు. అధికారంలోకి వస్తే మహబూబ్‌నగర్ పేరును పాలమూరుగా మారుస్తాము అన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశ విభజనకు కుట్ర చేస్తుందని ఆరోపిస్తున్నారు. ప్రధాని నరేంద్రమోడీ సర్కార్‌లో అన్ని ప్రాంతాలు సురక్షితంగా ఉన్నాయి అన్నారు. ఉత్తరప్రదేశ్‌లో డబుల్ ఇంజన్ సర్కార్ గడిచిన ఆరు సంవత్సరాల్లో 6 లక్షల ఉద్యోగాలు పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా ఇచ్చిందని గుర్తుచేశారు. ఇదే ఉద్యోగాల కోసం

మిగతా 2లో



# ఏరులై పారుతున్న మద్యం

- కళ్ళు మూసుకున్న అధికారులు
- బార్ల నుండి యదేచ్ఛగా బయటకు తరలిపోతున్న మద్యం
- ఈసీ నిబంధనలను తుంగలో తొక్కుతున్న అధికారులు



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** ఎన్నికల నిబంధనలు అయితే మాకు ఏమి మాకు అందాల్సిన అమ్మేమలు మాకు మడితే చాలు అనే ధోరణిలో అధికారులు కళ్ళు మూసుకొని తమ విధులను నిర్వర్తిస్తున్నారు. జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ మండలంలోని మద్యం ఆయా గ్రామాలలో ఏరులై పారుతుంది. ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా ఉపయోగించుకోవాలని ఎలాంటి మద్యం డబ్బుకు లొంగకుండా తమ ఓటును నిజాయితీగా వేసుకోవాలని ఓవైపు ఎన్నికల అధికారులు హుకుం జారీ చేసిన వారి నిబంధనలను ఇక్కడి అధికారులు పాటించడం లేదని మద్యమును విచ్చలవిడిగా గ్రామాలకు తరలిపోయి ఆయా పార్టీల నాయకులు ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తున్నారని ఆరోపణలు దండిగా వెల్లువెత్తుతున్నాయి.



***బార్ల నుండి మద్యం యదేచ్చగా తరలింపు...*** ఎన్నికల పుణ్యమా అంటూ మద్యం ఎక్కడి నుండైనా తరలిస్తామని నిబంధనలను ఆయా పార్టీల నాయకులు రాత్రి పగలు అనే తేడా లేకుండా వైన్ షాపుల నుండే కాక బార్ల నుండి కూడా పెద్ద ఎత్తున ట్రాక్టర్లు ఆటోలు ద్విచక్ర వాహనాలు తో పెద్ద ఎత్తున కాటన్ లను మద్యం తరలిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం సంబంధిత బార్ల నుండి ఒక్క క్వార్టర్ సీసా కూడా బయటకు తరలించకూడదనే నిబంధనలు బార్ల యజమానులు తుంగలో తొక్కుతున్నారు. బార్ల నుండి పెద్ద ఎత్తున మద్యమును

మిగతా 2లో

# పాలమూరు బిడ్డను ఆశీర్వదించండి

- పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హెూదా తీసుకొస్తాం
- దేవరకద్ర గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగరాలే
- తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి



**దేవరకద్ర మేజర్‌న్యూస్:** పాలమూరు బిడ్డను ఆశీర్వదించండి. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హెూదా తీసుకొస్తాం. దేవరకద్ర గడ్డమీద కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలి అంటూ తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఆదివారం నాడు కాంగ్రెస్ పార్టీ దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి వారి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి కాంగ్రెస్ పార్టీ విజయభేరి సభ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి గారు ముఖ్యఅతిథిగా హాజరై సభ సమావేశంలో కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు మార్పు కవాలి కాంగ్రెస్ రావాలి అంటూ కోరుతున్నారని. మన ప్రాంతం అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ రావాలని ఈసారి 14 .14. సీట్లు ఎమ్మెల్యే అభ్యర్థులు కాంగ్రెస్ పార్టీ నుండి గెలిపించాలని. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రతి ఎకరాకు పాలమూరు జిల్లాలో 25 లక్షల ఎకరాలకు సాగునీరు అందించి గ్రామ గ్రామాన తాగునీరు అందించే బాధ్యత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తీసుకుంటుందని వరు అన్నారు. అదేవిధంగా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని జాతీయ ప్రాజెక్టుగా పూర్తిచేసే బాధ్యత కూడా పార్టీ తీసుకుం టుందని సెప్టెంబర్ 17న కాంగ్రెస్ సోనియమ్మ తుక్కగుడా లో రాజీవ్ గాంధీ ప్రాంగణంలో తెలంగాణ ప్రజలకు ఎట్లా అయితే తెలంగాణ నమ్మకంతో ఇచ్చిందో ఈసారి అమలు చేస్తున్నటువంటి 6 గ్యారెంటీ లను కూడా



మిగతా 2లో

# పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటీ కేంద్రం గందరగోళం

- కరువైన సూచిక బోర్డులు బిసమాచారం ఇవ్వని నోడల్ అధికారి పత్యా నాయక్



**నాగర్ కర్నూల్ ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు తమ ఓటు హక్కు ఉన్న ప్రాంతంలోని పోలింగ్‌బూత్‌కు వెళ్లి ఓటు వేసేందుకు అవకాశం లేని ప్రభుత్వ ఉద్యోగులు ,ఇతర కొన్ని వర్గాలకు పోస్టల్ బ్యాలెట్, హెూం ఓటింగ్ లాంటి ఎన్నో సౌకర్యాలను ఎన్నికల కమిషన్ కల్పించింది. నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో ఇలా ఏర్పాటు చేశామని చెబుతున్న ఫెసిలిటీ సెంటర్ల వద్ద సరైన సమాచారం లేకపోవడం కలెక్టరేట్ పెద్ద భవనంలో ఎక్కడ బూత్ ఏర్పాటు చేశారన్న విషయంపై స్పష్టమైన సూచిక బోర్డులు లేకపోవడం ఇబ్బందికరంగా మారింది .ఈ విషయంలో సమాచారం ఇచ్చేవారు కూడా కరువయ్యారు. ఎలాగోలా పోస్టల్ బ్యాలెట్ కు సంబంధించి నియమించబడ్డ నోడల్ అధికారి పత్యానాయక్ వద్దకు వెళ్లి అడిగిన సరైన సమాధానం లేకపోగా అసలు ఆయనకు ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేశారా లేదా అన్న విషయంపై కూడా సరిగ్గా అవగాహన లేకపోవడం పలువురిని ఆశ్చర్యపరుస్తుంది. ఉద్యోగులకు ఇబ్బంది కరంగా కూడా మారింది. నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలోని కొల్లాపూర్, అచ్చంపేట నియోజకవర్గం పోస్టల్ బ్యాలెట్ వినియోగం కోసం ఏర్పాటు చేశామని చెబుతున్న ఫెసిలిటేషన్ సెంటర్ల విషయం గందరగోళంగా మారింది జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శనివారం రాత్రి విడుదల చేసిన ప్రకటనకు నోడల్ అధికారి పత్యానాయక్ చెప్పుతును సమాధానాలకు పొంతన లేకపోవడం పట్ల పలువురు

మిగతా 2లో

సూర్య
www.suryaa.com
సోమవారం
27 నవంబరు 2023

## బిజెపితోనే రామరాజ్యం

(మొదటి పేజీ తరువాయి)



తెలంగాణలో పరీక్షల్లో పేపర్ లీకేజి జరిగి నిరుద్యోగులకు అన్యాయం జరిగింది అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత భూ మాఫియా, రాజకీయ మాఫియా, మైనింగ్ మాఫియా అందిరి దోచుకుంటుందని ఆరోపించారు. 2013 కన్న ముందు యుపిలో కూడా మాఫియా ఉండేది అని నరేంద్రమోడీ సహకారంతో మాఫియాను అంతం చేశానని చేప్పారు. ఇక కెసిఆర్ పాలనకు సెలవు అన్నారు. అసెంబ్లీ అభ్యర్థి మిథున్ రెడ్డి, దేవరకద్ర అభ్యర్థి ప్రశాంత్‌రెడ్డి, మక్తల్ అభ్యర్థి జలంధర్ రెడ్డి, నారాయణపేట్ అభ్యర్థి రథన్ పాండు రెడ్డి జడ్చర్ల అభ్యర్థి చితరంజన్ దాస్ జిల్లా పార్టీ అధ్యక్షులు వీరబ్రహ్మచారి, మాజీ యంపి ఎపి జితేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటీ కేంద్రం గందరగోళం

(మొదటి పేజీ తరువాయి)

అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కొల్లాపూర్, అచ్చంపేట నియోజకవర్గ ఓటర్లుగా ఉన్న ఉద్యోగులు, విధినిర్వహణలో గుర్తింపు పాసులు పొందిన జర్నలిస్టులకు పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకునేందుకు ఈనెల 26, 27, 28 తేదీలలో ఉదయం 10:30 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఈ ఉదయ్ కుమార్ ప్రకటన విడుదల చేశారు .ఆ మేరకు ఆదివారం ఉదయం ఓటు వేసేందుకు వెళ్లిన వారికి అసలు కొల్లాపూర్ అచ్చంపేటకు సంబంధించిన పోలింగ్ కేంద్రం ఆచూకీ కనపడలేదు. ఈ విషయంలో ఎవరు సరియైన సమాధానం చెప్పకపోవడం, చెప్పేవారు లేకపోవడంతో పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి పత్యానాయక్ ను సంప్రదించగా ఆయన సమాదానం విచిత్రంగా ఉంది. శనివారం తోనే పోస్టల్ బ్యాలెట్ టైం పూర్తయిందని నేరుగా కొల్లాపూర్ లేదా అచ్చంపేట వెళ్లి అక్కడే ఆర్వో సెంటర్లో ఓటు వేసుకోవాలంటు ఉచిత సలహా ఇచ్చారు. కలెక్టర్ ఇచ్చిన ప్రకటన గూర్చి ఆయనకు వివరించబోయిన వినే పరిస్థితి కనబడకపోగా అడిగిన వారిపై దురుసుగా మాట్లాడారు. శనివారం రోజు తాను స్వయంగా కొల్లాపూర్ అచ్చంపేట పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వేయించానని దబాయింపుకు దిగడమే కాక అడిగిన వారిని మీరే కన్ఫ్యూజ్ అవుతున్నారంటూ ఎదురు దాడికి దిగారు. పక్కన ఉన్న ఓ మహిళా సిబ్బంది ఈరోజు ఏర్పాటు చేస్తామని చెప్పినట్లు ఆయనకు గుర్తు చేయబోగా అది కూడా ఆయన పట్టించుకున్న దాఖలాలు లేవు. ఓటు వేసేందుకు వెళ్లిన వారికి సరైన సూచిక బోర్డు లేకపోవడం అడిగితే సమాధానం చెప్పే వ్యవస్థ కరువై చివరికి నోడల్ అధికారి కూడా తన పరిధిలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారా చేయలేదా అన్న విషయం కూడా అవగాహన లేకుండా మాట్లాడడం ఎన్నికల కమిషన్ ఓటు హక్కు వినియోగించుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలకు గండి కొట్టేలా మారిందని పలువురు భావిస్తున్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవవేడుకలు



**ఇటిక్యాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల కేంద్రంలోని పదవ బెటాలియంలో భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అసిస్టెంట్ కమాండెంట్ శ్రీ సాంబశివరావు ముఖ్యఅతిథిగా పాల్గొని రాజ్యాంగ నిర్మాణంలో ప్రముఖ పాత్ర పోషించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలతో సత్కరించి రాజ్యాంగం అందించిన మహానుభావులను స్మరించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమాండెంట్ సాంబశివరావు మాట్లాడుతూ రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యత, అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు రాజ్యాంగ విలువలను ప్రచారం చేయడమే ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు కావున ప్రతి ఒక్కరూ రాజ్యాంగం యొక్క ప్రాధాన్యత తెలుసుకోవాలని సూచిస్తూ రాజ్యాంగం పట్ల కృతజ్ఞతా భావంతో ఉండాలని ప్రతి ఒక్కరితో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.

## ఏరులై పారుతున్న మద్యం

(మొదటి పేజీ తరువాయి)



తరలిస్తున్న ఎక్సైజ్ అధికారులు ఫ్లయింగ్ స్క్వాడ్స్ ఎన్నికల అధికారులు కళ్ళు మూసుకుని విధులు నిర్వర్తిస్తున్నారని మహిళలు ప్రజలు పెద్ద ఎత్తున వారిపై మండిపడుతున్నారు. బార్ల నుండి అక్రమంగా మద్యం బయటకి తరలిపోతున్న సమాచారం ఎక్సైజ్ అధికారులకు తెలిసిన ఆ మద్యం పై నిగావేసి మధ్యాహ్నం పట్టుకోవాల్సిన అధికారులు ఎందుకు నిఘా వేయడం లేదని ప్రజలు అధికారులను ప్రశ్నిస్తున్నారు. పట్టపగలే రోడ్లపై ఏరులై పారుతున్న మద్యమును పట్టుకోవడంలో అధికారులు విఫలమవుతున్నారని ఆరోపణలు వెళ్ళు వెతుతున్నాయి.

***ఎక్సైజ్ అధికారులు కేసులు ఎందుకు చేయడం లేదు?...***

అక్రమంగా తరలిపోతున్న మద్యం పై ఎక్సైజ్ అధికారులు ఎందుకు కోరడ రులపిస్తలేరని ఎక్సైజ్ అధికారులపై అనుమానాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గ కేంద్రంలోని ఎక్సైజ్ సీఐ కార్యాలయం ఉన్న అల్లంపూర్ లోని ఒక బార్ నుండి వందలాది కాటన్ల మద్యము బయటకు తరలిపోతూ ఉన్న అల్లంపూర్ ఎక్సైజ్ అధికారులు ఎందుకు పట్టుకోవడం లేదని ఎక్సైజ్ అధికారులపై ప్రజలు మండిపడుతున్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం సామాన్యత బారు నుండి మద్యం బయటకు వెళ్లకుండా నిగవుంచాల్సిన బాధ్యత ఎక్సైజ్ అధికారులకు ఉన్న అట్టి నిఘాను ఎందుకు ఆ బారుపై పెట్టడం లేదని అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత బార్ నుండి ఎక్సైజ్ అధికారులకు ఏమైనా మామూలు ముడుతున్నాయా అనే కోణంలో ప్రజలు చర్చించుకుంటున్నారు. అల్లంపూర్ లోని ఉన్న ఓ బారుకు ఇంత పెద్ద మొత్తంలో మద్యం ఎక్కడి నుండి వస్తుందో అన్న విషయం కూడా కొంతమంది మేధావులు ప్రజలు చర్చించుకుంటున్నారు.

***ఈసీ నిబంధనలను తుంగలో తొక్కుతున్న అధికారులు...*** ఎన్నికల నియమ నిబంధనలను పాటించాల్సిన ఆయా శాఖల అధికారులు ఈసీ నిబంధనలను తుంగలో తొక్కుతూ ఏసి ఇచ్చిన ఆదేశాలను పాటించకుండా గుడ్డిగా విధులు నిర్వహిస్తున్నారని ఆరోపణలను అధికారులు చవి చూడాల్సి వస్తుంది. నిబంధనలను పాటించని అధికారులపై కోరడ నిలిపిస్తామని ఎన్నికల అధికారులు ముందుగానే ఆయా శాఖలకు ఆదేశాలు ఇచ్చిన ఇక్కడి అధికారులకు మాత్రం ఆదేశాలు ఎందుకు వర్తించడం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఓటర్లకు మద్యం డబ్బు తరలిపోకుండా అరికట్టాల్సిన ఆయా శాఖల అధికారులు ఆనిబంధనలను పాటించడం లేదని దండిగా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అల్లంపూర్ నుండి ఆయా గ్రామాలకు పట్టపగలే మద్యం సరఫరా అవుతున్న వాటిని అరికట్టాల్సిన ఆయా శాఖల అధికారులు ఎందుకు అరికట్టలేక పోతున్నారని గ్రామాలలో చర్చ జోరుగా కొనసాగుతుంది. సంబంధిత బారు నుండి పెద్ద ఎత్తున మద్యం బయటకు తరలి వెళుతున్న ఆ మద్యంపై ఆయా శాఖ అధికారులు పట్టుకొని కేసులు చేయాల్సిన బాధ్యత ఎంతైనా ఉన్నా కేసులు చేస్తే మాకేం వస్తుందని మా జేబులోకి ఎంత వస్తుందో నని ఆలోచిస్తున్న అధికారులు ఓటర్లకు మద్యం నుండి ప్రలోభ పెడుతున్న వారిపై కేసులు ఎందుకు చేస్తలేరు ఇట్టే అర్థమయిపోతుందని ప్రజలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఎక్సైజ్ అధికారులకు మాత్రం ఎంత ఎక్కువ మద్యం తరలిపోతే అంత పెద్ద మొత్తంలో మూడు పువ్వులు ఆరు కాయలుగా తమకు మామూలు ముడుతుందని ధోరణిలో వీధులు నిర్వర్తిస్తున్నారని ఓటర్లు ప్రజలు వారిపై మండిపడుతున్నారు. యువతపై మద్యం ప్రభావం... ఎన్నికల సందర్భంగా ఆయా పార్టీల నాయకులు వారు ఇచ్చే మద్యం ప్రధానంగా యువతపై ప్రభావం చూపుతుంది. ఎన్నికల పుణ్యమా అంటూ పార్టీలు ఇచ్చే మద్యముకు యువత బానిసై చెడు అలవాట్లకు పోయే ప్రమాదం ఉన్నదని ప్రజలు చర్చించుకుంటున్నారు. గ్రామాలకు అక్రమంగా మద్యమును అరికట్టడంలో అధికారులు సింహ స్వప్నంగా ముందుకు వెళితే మద్యం నుండి యువత దూరంగా ఉండి చెడు అలవాట్లకు బానిస కాకుండా ఉండవచ్చని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఆయా శాఖల అధికారుల తప్పుదమువల్లనే యువత మద్యం కు బానిస కావలసి వస్తుందని అధికారులు ఇకనైనా అక్రమంగా బార్ల నుండి బయటకు వచ్చే మద్యంపై ఉక్కు పాదం మోపి ఓటర్లకు యువతకు అండగా నిలవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని గ్రామాలలో చర్చనీయాంశంగా ఉన్నది. బార్ల నుండి మద్యం బయటకు రాకూడదు... జిల్లా ఎక్సైజ్ ఎస్ సైదుల... జోగులాంబ గద్వాల జిల్లాలోని ఏ బార్ నుండైనా మద్యం బయటకు పంపకూడదని ఎవరైనా బార్ల నుండి బయటకు తీసుకువెళ్లిన పార్టీ బార్ యజమానులపై తీసుకువెళ్లే వ్యక్తులపై చట్టరీత్యా కేసులు నమోదు చేయడం జరుగుతుంది. ప్రతిరోజు అక్రమంగా తరలించే మద్యంపై మా సిబ్బందితో నిఘా ఏర్పాటు చేశాం.

## పాలమూరు బిడ్డను ఆశీర్వదించండి

(మొదటి పేజీ తరువాయి)



సోనియమ్మ తప్పకుండా ఇస్తుందని వారు తెలిపారు. ఒకటి మహాలక్ష్మి పథకం ద్వారా 2500.వందల రూపాయలు పరితోషకం సోనియమ్మ ఇస్తుందని అలాగే గ్యాస్ సిలిండర్ ధర 500 రూపాయలకే. ఇస్తున్నారని వచ్చే నెల నుండి ఎక్కడ చేయి ఆపితే అక్కడ బస్సు ఆగుతుందని ఎక్కిన ప్రతి ఆడపరచుకు ఫ్రీగా ఉంటుందని. అలాగే కళ్యాణ లక్ష్మి సంబంధించి ఒక లక్ష రూపాయలు తులం బంగారం పెళ్లి చేసుకునే ప్రతి ఆడబిడ్డకు ముందే సోనియమ్మ అందిస్తుందని అన్నారు. అలాగే ఇల్లు లేని పేదవారికి. ఇల్లు కూడా కట్టిస్తున్నామని అదేవిధంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పది లక్షల రూపాయలు అందించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించుకున్నారు. అని వారు అన్నారు అందుకే ఆదరించండి అభిమానించండి కాంగ్రెస్ పార్టీని గెలిపించండి. మరుపు కావాలి కాంగ్రెస్ రావాలే .పాలమూరు గడ్డమీద అభివృద్ధి రాబోతుందని. మన ప్రాంతం అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని వారు అన్నారు. ఈ ప్రాంతంలో దేవరకద్ర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మధుసూదన్ రెడ్డి జిఎంఆర్ పాలమూరు బిడ్డ నిలబడ్డారని భారీ మెజారిటీతో గెలిపించి దేవరకద్ర గడ్డ మీద కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో. మాజీ ఎమ్మెల్యే సీతా దయాకర్ రెడ్డి. నాయకులు అరవింద్ కుమార్ రెడ్డి దేవరకద్ర నియోజకవర్గం కాంగ్రెస్ కార్యకర్తలు మండలాల గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పొట్ట కొట్టాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీని బొంద పెడదాం

### - గువ్వల బాలరాజు

**వంగూరు మేజర్ న్యూస్.** రైతుల పొట్ట కొట్టాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీని బొంద పెడదామని అచ్చంపేట అసెంబ్లీ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజు అన్నారు. ఆయన ఆదివారం ఎన్నికల్లో భాగంగా మండల పరిధిలోని దిండి చింతపల్లి మాచినేని పల్లి వెంకటాపూర్ వంగూరు తిరుమలగిరి గ్రామాలలో పర్యటించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ చెబుతున్న ఆరు గ్యారెంటీలు మోసపూరితంగా ఉన్నాయన్నారు. రైతులకు వ్యవసాయానికి మూడు గంటల కరెంటు చాలని చెబుతున్న రేవంత్ రెడ్డి మాటలు విడ్డూరంగా ఉన్నాయన్నారు. సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధితోపాటు అనేక సంక్షేమ పథకాలు నేరుగా నిరుపేదలకు అందుతున్నాయన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. ఉచిత 24 గంటల కరెంటు తో పాటు సాగునీరు రైతుబంధు రైతు భీమా పథకాలను నిరాటకంగా అమలుపరుస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతానికి సాగునీరుతో పాటు అనేక అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పే మాయమాటలను నమ్మొద్దు అన్నారు. ఈ ప్రాంత ప్రజలు మరొకసారి ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి మాజీ అధ్యక్షులు గణేష్ రావు నరేందర్ రావు సింగిల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి జిల్లా కోఆప్షన్ మెంబర్. హమీద్ సర్పంచులు లావణ్య ఎల్ల గౌడు సరిత రవీందర్ రెడ్డి సంపత్ శ్రీనివాస్ రెడ్డి నాయకులు లాలు యాదవ్ శ్రీపతిరావు పుల్లయ్య యాదవ్ వెంకటేశ్వరరావు నరేందర్ గౌడ్ హరినాథ్ ఆనంద్ రెడ్డి రాజా రంగారావు అంకు సురేందర్ నర్సిరెడ్డి సాయిలురాజేందర్ రెడ్డి మల్లేష్ దేవా జంగయ్య సయ్యద్ అలీ తదితరులు పాల్గొన్నారు.



## అంత్యక్రియలకు ఆర్థికసాయం : ఎంఎల్‌ఏ లక్ష్మారెడ్డి



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** నవాబ్‌పేట మండలపరిధిలోని దొడ్డిపల్లి గ్రామానికి చెందిన దరిపల్లి యాదమ్మ మృతి చెందినందున ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి, అంత్యక్రియల నిమిత్తం జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ సి.లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు కూచూరు గ్రామ బిఆర్ఎస్ నాయకులు పి.నాగిరెడ్డి, పి.సంజీవరెడ్డి, డాక్టర్ వీర భోజయ్య చారి, జి.శంకర్, బైరు రవి, బైండ్ల రాములు, ఎల్లయ్యలు దొడ్డిపల్లి గ్రామ బిఆర్ఎస్ నాయకులు పి.చంద్రారెడ్డి పి.రాములు, ఎస్. భీమయ్య కె. కృష్ణారెడ్డిలు రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు.

## రేవంత్‌రెడ్డి బహిరంగ సభకు బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు



**మూసాపేట్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని చక్రాపూర్, అచ్చాయపల్లీ, జానంపేట, తిమ్మాపూర్, పోల్కంపల్లీ, సంకలమద్ది, వేముల, నిజాలాపూర్, కోమిరెడ్డిపల్లీ, సూర్తి తండా, గ్రామాల నుండి నియోజకవర్గంలో నిర్వహించిన రేవంత్ రెడ్డి బహిరంగ సభకు కదలిన కాంగ్రెస్ నేతలు చక్రపూర్ బహిరంగ సభ బయలుదేరిన కాంగ్రెస్ కార్యకర్తలకు గ్రామ ఎంపీటీసీ లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ గ్రామ ప్రజలతో చర్చించి గ్రామానికి అవసరమైన నీటి వ్యవసాయ నీటిపారుదల కోసం అవసరమైన స్థలాన్ని మరికుంటలో చిన్న రిజర్వ్‌ను కట్టాలని గ్రామ ప్రజల మాండల్ అన్ని గ్రామ నాయకులు స్థానిక %ఎ శ్రీఖ% కు మన గ్రామ నుడి లెటర్ ఈచము కానీ ఫలితం లేకుండా పోయింది పైగా వేరే గ్రామాలలో చక్రపూర్ ప్రజలను వెంబడి వేసుకొని రావద్దని అన్నారు గ్రామ అధ్యక్షులు జి ఆంజనేయులు,బ్రమయ, ఉప్పరీ రమేష్, గజిలి వెంకటేష్,తుప్పలి వెంకటేష్, కే ప్రతప్ రెడ్డి, మోజర్ల రామచంద్రయ్య, గుగ్గిల తిరు పతి, కందూరు భగవంతు, మీసాల పెద్ద బుచన్న, కూర్వ ప్రశాంత్, గజ్జలి కురుమూర్తి, టి నరేష్, టి.వెంకట్రాములు, ఇసురంపల్లీ తిరుపతి, ఎలప్పు మోగులయ,యువ నాయకులు, విష్ణు, డి శ్రీహరి, కే అనందు, పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీలో చేరిన దమాయపల్లి మాజీ సర్పంచ్ లక్ష్మీ బాయ్



**కోయిలకొండ మేజర్ న్యూస్:** తెలంగాణ పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పర్ణిక రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కోయిలకొండ మండలంలో ఉన్న ద మయపల్లి గ్రామపంచాయతీ చెందిన భీ ఆర్ఎస్ పార్టీ గిరిజన నాయకురాలు( మాజీ సర్పం చ్) లక్ష్మీ బాయ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. దమాయపల్లి మాజీ సర్పంచ్ లక్ష్మీబాయ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీతోనే గిరిజన తండాలు అభివృద్ధి చెందాయని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆమె తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 6 గ్యారంటీలు ప్రజలకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పర్ణిక రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని ఆమె తెలిపారు.

## వనపర్తి జిల్లాను ఆదర్శవంతంగా తీసుకెళ్తా



**గోపాలపేట మేజర్‌న్యూస్:** వనపర్తి జిల్లాను దేశంలోనే ఆదర్శవంతంగా అభివృద్ధి చేసి చూపిస్తానని స్వతంత్ర అభ్యర్థి రుక్మాంగధర్ యాదవ్ అన్నారు ఆదివారం గోపాల్పేట మండ లంలో ప్రచారం చేపట్టారు గడపగడపకు వెళ్లి ప్రచారం చేశారు స్వతంత్ర అభ్యర్థిగా గెలిపిస్తే అధికార పార్టీపై ఒత్తిడి తీసుకువచ్చి జిల్లాను అభివృద్ధి చేస్తారని తెలిపారు

# అధిపత్యం కోసమే చల్లా ఆరాటం : మాజీ ఎంపి మందజగన్నాథం



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణంలో నీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో. కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపి శ్రీ మంద జగన్నాథం మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కు కనీసం ఫుల్ ఫాం కూడా తెలియని వాడిని ఈ రోజు మన పై రు ద్దెందుకు ఎమ్మెల్సీ చల్లా పూనుకున్నారు. అసలు అలంపూర్ ఎస్సీ నియోజక వర్గం గా ఎర్పాటు అయిన తర్వాతనే అభివృద్ధి నోచుకొంది. గతంలో ఎమ్మెల్యే గా చేసిన చల్లా వెంకట్రామరెడ్డి చేసిన అభివృద్ధి పనులు ఏమిటి? అయన కు చిత్త శుద్ధి ఉంటే శ్వేతా పత్రం విడుదల చేయ్య మనండి! కేవలం డబ్బు అహంకారంతోనే ఆధిపత్య రాజకీయాలకు తెరలేపారు తప్పా మరొకటి లేదు. మా అయంలో లోనే. వివిధ కళాశాలలు.. తుమ్మిళ్ళ లిఫ్ట్ ఇరిగేషన్ వంద పడకల ఆసుపత్రి తో అనేక రకాలుగా ఈ రోజు అలంపూర్ ను అభివృద్ధి చెయ్యడం జరిగింది. చల్లా ఏమీ అభివృద్ధి చేశారు? అయన నిలబెట్టిన వారు ఏమీ ప్రజా సేవ చేశారు. కనీసం నాకు ఓట్లు వెయ్యండి అనీ అడగడం మాట్లాడడం కూడా రాని వ్యక్తి రేపు మన సమస్యల పరిష్కారం కోసం అసెంబ్లీ లో ఏలా మాట్లాడుతాడు. ఇక సారి అలంపూర్ ప్రజలు ఆలోచించండి. ప్రస్తుతం అన్ని వర్గాల ప్రజల కు ఇక్కడ స్వేచ్ఛ వుంది. రేపు చల్లా కాంపౌండ్ లో ఉన్నా ఉన్నా వాడు. తన పనీ మనిషీ ఎమ్మెల్యే అయితే. అధిపత్యం మే రాజ్యమేలుతుంది. అయన చుట్టూ ఉండే ఆ సామజిక వర్గాల నలుగురు ఐదుగురు పెత్తనమే కొనసాగుతుంది. వారు చెప్పినట్లే వినాల్సి వస్తుంది. మళ్లీ మన అలంపూర్ అభివృద్ధి కి నోచుకొకుండా వెనక బాటుకు గురవుతుంది కాబట్టి అలంపూర్ లో నీ అన్ని సామాజిక వర్గాల ప్రజలు చైతన్య వంతులు గా ఆలోచించి..చదువుకున్నా వారు. ప్రశ్నిచే గొంతుక రాజకీయ అనుభవం కలిగిన సంపత్ కుమార్ కు ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించి. అలంపూర్ ను మరింతగా అభివృద్ధి చేసుకొందాం. మనకు ఉన్నా స్వేచ్ఛ స్వతంత్రాన్ని న కాపాడు కుందామన్నారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ సీనియర్ నాయకులు మంద.శ్రీనాథ్ మాజీ సింగిల్ విండో ఐజ జానయ్య కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మద్దిలేటి . కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి మైనర్ బాబు తదితులున్నారు.

# కబడ్డీ క్రీడాకారుల ఉన్నతికి చేయుత

### - జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి - జిల్లా సీనియర్ మహిళా కబడ్డీ జట్టు ఎంపిక



**లింగాల, మేజర్‌న్యూస్:** కబడ్డీ క్రీడ అభ్యున్నతికి పాటుపడుతూ క్రీడాకారుల ఉన్నతికి చేయూత అందిస్తు న్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి అన్నారు. రాష్ట్రస్థాయిలో జరిగే కబడ్డీ పోటీలకు జిల్లా సీనియర్ మహిళల జట్టు ఎంపిక పోటీలను జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో లింగాలలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల క్రీడా మైదానంలో పిడి వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో ఆదివారం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి 70 మంది క్రీడాకారినులు హాజరై తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ప్రతిభ కనబరిచిన 12 మంది క్రీడా కారినులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింబించే ప్రాచీన క్రీడయైన కబడ్డీ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. బాల బాలికలకు, యువతి యువకులకు ప్రోత్సహించే విధంగా పోటీలను నిర్వహించి క్రీడాకారులు రాణించే విధంగా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో క్రీడా నైపుణ్యత దాగి ఉన్న క్రీడాకారులకు జాతీయస్థాయిలోకి తీసుకురావడానికి ఈ పోటీలు దోహదపడతాయని అన్నారు. గెలుపు ఓటములు సమానంగా చూసినప్పుడే ఎదగడానికి మార్గం సుగమవుతుందని సూచించారు. ఎంపిక అయిన క్రీడాకారిణిలు డిసెంబర్ 4 నుంచి 6వ తేదీ వరకు నిజామాబాద్ జిల్లా బుస్సాపూర్‌లో జరగనున్న 70వ తెలంగాణ రాష్ట్ర స్థాయి చాంపియన్‌షిప్‌లో పాల్గొంటారని జిల్లా కాబట్టి అసోసియేషన్ కార్యదర్శి యాదయ్య గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు కుమార స్వామి, మోహన్ లాల్, రమేష్, అబ్దుల్లా, రాఘవేందర్, ప్రకాష్, భారతి, రామన్ గౌడ్, వ్యాయామ ఉపాధ్యాయులు పురం చంద్, రవి, కృష్ణవేణి, మమత, సునీత, నేషనల్ క్రీడాకారులు గణేష్, సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కి ప్రజల్లో ఆదరణ పెరుగుతోంది

### - కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు నర్సింహా చారి



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఎన్నికల ప్రచారంలో పాల్గొని చేతి గుర్తుకు ఓటు వేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై ఆదరణ పెరుగుతోంది అని అన్నారు. మహిళలు స్వచ్ఛందంగా మేము కూడా సిద్ధమంటు కదం తొక్కి మన గ్రామాలు అభివృద్ధి చెందాలి అంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి అని కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు 6 గ్యారంటీలు రైతులకు పక్కాగా 200000/ రెండు లక్షల రుణమాఫీ అవుతుంది అని,రైతుబంధు ఏడాదికి 15 వేల రూపాయలు మరియు భూమి లెని కౌలు రైతులకు 12 వేల రూపాయలు మరియు రైతు బీమా 10 లక్షలు పక్కాగా వస్తాయి అని,మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం మరియు ప్రతి నెలల 2500 నెలవారీ ఖర్చుల కొరకు వస్తాయని,ప్రతి ఆడబిడ్డ పెళ్లికి 100000/లక్ష రూపాయలు మరియు తులం బంగారం గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకే వస్తుంది. వృద్ధులకు నెలవారి పింఛన్ 4000 రూపాయలు వస్తాయి అని ఇల్లు కట్టుకునే వారికి ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సహాయంగా అందిస్తామని మరియు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోపే రెండు లక్షల ఉద్యోగాలు వస్తాయి అని కాంగ్రెస్ పార్టీ ఈ ఐదు గ్యారంటీలను ప్రతి ఇంటికి వెళ్లి గడపగడపకు ప్రచారం చేసి వివరంగా వివరించారు. జడ్చర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి పది సంవత్సరాలు అవకాశం ఇచ్చిన మా గ్రామంలో ఏ ఒక్క గ్రామాని అభివృద్ధి చేసింది ఏమీ లేదు అని ఈసారి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అనిరుద్ రెడ్డికి మా పూర్తి మద్దతు ఉంటుందని వారిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని తెలిపారు.


**Format C-7**

**(for political parties to publish in the newspapers, social media platforms & website of the party)**

Information regarding individuals with pending criminal cases, who have been selected as candidates, along with the reasons for such selection, as also as to why other individuals without criminal antecedents could not be selected as candidates.
(As per the Commission's directions issued in pursuance of the Order dated 13.02.2020 of the Hon'ble Supreme Court in contempt petition(C) no. 2192 of 2018 in WP(C) no. 536 of 2011).

Name of Political Party : **BAHUJAN SAMAJ PARTY**
Name of the Election : **Telangana State Legislative Assembly**
Name of State/UT : **TELANGANA**
(1) Name of the Constituency : **076-Devarakadra Assembly Constituency**
Name of the Candidate : **BASIREDDY SANTHOSH REDDY**

| Sl No. | | | |
|---|---|---|---|
| 1 | **Criminal antecedents** | | |
| | a. | Nature of the offences | Criminal Offence |
| | b. | Case No.1 | FIR.No:64/2020 Chinna Chinthakunta Police Station |
| | | Case No.2 | FIR.No:76/2023Chinna Chinthakunta Police Station |
| | c. | Name of the Court | Not Applicable |
| | d. | Whether charges have been framed or not (Yes/No) | Yes |
| | e. | Date of conviction, if any | Not Applicable |
| | f. | Details of punishment undergone, if any | Not Applicable |
| | g. | Any other information required to be given | Not Applicable |
| 2 | The reasons for the selection of the candidate. Selection shall be with reference to the qualifications, achievements and merit of the candidate, and not mere "winnability"at the polls | | All the cases are politically foisted cases. He has good reputation in Society and fighting for upliftment of poor people. |
| 3 | Reasons as to why other individuals without criminal antecedents could not be selected as candidates (not more than 100 words) | | This Candidate is well educated |

**2) Name of the Constituency -076 Devarakadra Assembly Constituency**
**Name of the Candidate -BASIREDDY SANTHOSH REDDY**
• In the case of election to Council of States or States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of Constituency.

**Sd/-**
Signature of office bearer of the Political Party
Name and Designation: **Sridhar (National Treasurer)**

## బిఆర్ఎస్ పార్టీలో చేరికలు..



**చిన్నంబావి మేజర్ న్యూస్:** చిన్నంబావి మండల పెద్దమారు గ్రామం లో సత్యం నాయుడు, కేతపాగ శివకృష్ణ, నేడు ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎంపీపీ సోమేశ్వరమ్మ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరినారు వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించిన బీరం హర్షవర్ధన్ రెడ్డి నియోజకవర్గన్నీ అభివృద్ధి చేసేన బీరం హర్షవర్ధన్ రెడ్డి కే మా మద్దతు అని,వారి అడుగు జాడల్లో కొల్లాపూర్ అభివృద్ధి కోసం పని చేస్తామని పార్టీలో చేరమన్నారు. 19 ఏళ్ళ పాలనలో సొంత అభివృద్ధి తప్ప కొల్లాపూర్ అభివృద్ధిని గాలికి వదిలేసారని ఇప్పుడు మళ్లీ కళ్ల బొల్లి మాటలు చెపుతూ ఓట్లు అడగటానికి మీ ముందుకు వస్తున్నారని..అలాంటి నాయకులను నమ్మవద్దని మీ ఓటుతో బుద్ధి చెప్పాలని అన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత చేసిన అభివృద్ధి కళ్ల ముందే ఉందని,,అభివృద్ధికి పట్టం కట్టాలని ,మరొక్కసారి ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని ప్రజలను బీరం హర్షవర్ధన్ రెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో చిన్నబావి ఎంపీపీ సోమేశ్వరమ్మ తో పాటు అశోక్ రెడ్డి, హరికిషన్ రెడ్డి,శరత్ కుమార్, శాలు బాష బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రమేష్‌ను పరామర్శించిన ఎగ్గని నర్సింలు



**అడ్డాకుల మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కందూరు రమేష్ కొన్ని రోజుల క్రితం కింద పడి వెన్నెముక దెబ్బ తినడం జరిగింది. విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు ఎగ్గని నర్సింలు శనివారము రాత్రి పరామర్శించి ఆరోగ్య పరిస్తితి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి, గొడుగు ఆంజనేయులు, సత్యన్న, పాల్గొన్నారు.

## పోటాపోటీగా ప్రచారాలు



**గోపాలపేట మేజర్ న్యూస్:** గోపాలపేట మండలంలో పోటా పోటీగా ప్రచారాలను కొనసాగిస్తున్నారు ఆదివారం టిఆర్ఎస్ పార్టీ నుంచి ఎన్నికల సమన్వయకర్త వంగూరు ప్రమోద్ రెడ్డి కార్యకర్తలు గడపగడపకు వెళ్లి ప్రచారం చేశారు చేసిన అభివృద్ధి పనులను ప్రజల దృష్టికి తీసుకెళ్తూ ప్రచారాలు చేపట్టారు అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నుంచి వనపర్తి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొంకి వెంకటేష్ ఆర్టిఏ చైర్మన్ కొంకి రమేష్ మండల ఉపాధ్యక్షుడు సుధాకర్ రావు కార్యకర్తలు ప్రచారాలు చేపట్టారు గడపగడపకు వెళ్లి ఆరు గారెంటీల పథకాలను చూయిస్తూ ప్రచారం చేపట్టారు.

## దేవరకద్రలో ఘనంగా రాజ్యాంగా దినోత్సవం



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రంలో ఆదివారం నాడు అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహంకు అంబేద్కర్ సంఘం పెద్దలు యువకులు చిన్నారులు ప్రతి ఒక్కరు కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం సభ్యులు పెద్దలు యువకులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి పాలనను అంతం చేద్దాం ..

## - మక్తల్‌లో సిద్ధి రామయ్య రోడ్ షో

**మక్తల్, రూరల్ మేజర్ న్యూస్:** మక్తల్ పట్టణ కేంద్రంలో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో భాగంగా మక్తల్ అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో కన్యకా పరమేశ్వరి ఆలయం నుండి కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్యతో రోడ్ షో నిర్వహించి అంబేద్కర్ చౌరస్తాలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్నర్ మీటింగ్ ను ఉద్దేశించి కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధి రామయ్య మాట్లాడుతూ... బిఆర్ఎస్ బీజేపీ నాణ్యానికి బొమ్మ బొరుసు







లాంటివని బిజెపి పార్టీ బిఆర్ఎస్ గెలుపు కొరకు పని చేస్తుందని కెసిఆర్10 సంవత్సరాలు అధికారంలో ఉండి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశాడని తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రతి ఒక్కరి పైన 94 వేల రూపాయల అప్పు ఉంది అన్నారు. మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి దేశానికి నాలుగింతలు అప్పు పెరిగిందని ఈ దేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత 55 సంవత్సరాలలో కాంగ్రెస్ పాలనలో చేసిన అప్పు బీజేపీ, బిఆర్ఎస్ కేవలం పదేళ్లలో అంత కన్న అప్పు చేశారు అన్నారు. మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత రాష్ట్రంలో చంద్రశేఖర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత దేశములో రాష్ట్రములో ధరలు ఆకాశాన్ని అని ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సిలిండర్ ధర 400 ఉన్నది నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత సిలిండర్ ధరలు 1200 రూపాయలు పెరిగాయి అని తెలంగాణలో డీజిల్ ధరలు 97ఉంటే కర్ణాటకలో 87రూపాయలు ఉంది అని కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఐదు గ్యారంటీలను అమలు చేస్తున్నాం అని అన్నారు. చంద్రశేఖర రావు ఆయన కుమారుడు కర్ణాటకలోని గ్యారెంటీలను సక్రమంగా జరగడంలేదని అమలు పరచడం లేదని అబద్ధాలు చెప్పుతున్నారని మేము అధికారంలోకి వచ్చిన తర్వాత ఐదు గ్యారెండులను అమలుపరుస్తున్నాము అన్న భాగ్యం కింద 7 కిలోలు బియ్యం, ఇస్తున్నాము అని గృహలక్ష్మి, పతకము క్రింద ఒక్కకోటి 14 లక్షల స్త్రీలకు ఈ పథకము అమలుపరుస్తున్నాము మా కర్ణాటకలో రైతులకు 24 గంటలు కరెంట్ ఇస్తున్నాము కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన తరవాత ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని అన్నారు ఈ కార్నర్ మీటింగ్ లో కర్ణాటక మినిస్టర్ బోస్ రాజ్ నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలకృష్ణారెడ్డి, మాన్వి రామారావు, పోలీస్ పటేల్ చంద్రశేఖర్, కొత్తకోట సిద్ధార్థ రెడ్డి, గోపాల్ రెడ్డి, రవి కుమార్ యాదవ్, నారాయణపేట జిల్లా మత్స్యశాఖ అధ్యక్షుడు కోళ్ల వెంకటేష్, కావలి హరి నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్, బిజెపి నాయకుల మోసపూరిత. మాయ మాటలు నమ్మొద్దు

## - ఎమ్మెల్యే అభ్యర్థి ఆల వెంకటేశ్వర్ రెడ్డి



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ బిజెపి నాయకుల మోసపూరిత మాయమాటలు నమ్మొద్దని .70 సంవత్సరాల పాలనలో చేయని అభివృద్ధి ఇప్పుడు వచ్చి చేస్తామంటే నమ్మే పరిస్థితిలో ఎవరు లేరని దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు ఆదివారం నాడు మండల పరిధిలోని బసవయపల్లి జినగరాల డోకూర్. ఇస్రాంపల్లి కోయిల్ సాగర్ చినరాజమూర్ తదితర గ్రామాలలో ముమ్మారంగా విస్తృతంగా ప్రచార కార్యక్రమంలో భాగంగా వారు పర్యటించి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు దేవరకద్ర నియోజకవర్గాన్ని అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని నియోజకవర్గం గ్రామాలు అభివృద్ధి చెందాలంటే మళ్ళీ తెలంగాణ ప్రభుత్వమే రావాలని కావున ఎవరొచ్చింది మాయమాటలు చెప్పినా నమ్మొద్దని 30వ తారీఖు నాడు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని వారు అన్నారు గ్రామాలలో ఎంతో మందికి రైతులకు మహిళలకు బీదవారికి లేని వారికి రైతు బీమా రైతు బంధు ఎల్ఓసి కళ్యాణ లక్ష్మి ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు అందించామని వారు తెలిపరు అభివృద్ధి చేసిన ఆలన్నకు అండగా కదులుతున్న దేవరకద్ర పల్లెలు. మొదటగా గ్రామ గ్రామాలలో మండల గ్రామాల సర్పంచ్లు నాయకులు గజమాలతో డప్పు వైద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో. బసవయ్య పల్లి గ్రామ సర్పంచ్ . సుజాత శ్రీనివాసులు మండల కో ఆప్షన్ సభ్యులు కదిర్ పష చిన్న మొగులన్న. యూత్ అధ్యక్షులు రమేష్. అదేవిధంగా జింగరాల సర్పంచ్ శ్యాంసుందర్ ఎంపిటిసి తిరుపతయ్య మరియు డోకూరు పిఎస్సిఎస్ చైర్మన్ నరేందర్ రెడ్డి . ఇశ్రంపల్లి సర్పంచ్ శివరాజ్.కోయిల్ సాగర్ సర్పంచ్.లక్ష్మమ్మ విజయ్.వివిధ గ్రామాల సర్పంచులు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నరు..

# బిఆర్ఎస్ నేతల అక్రమాల పట్ల కాంగ్రెస్ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండండి

## - ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి



**నాగర్ కర్నూల్ ప్రతినిధి, మేజర్ న్యూస్:** నియోజకవర్గంలో కాంగ్రెస్ కార్యకర్తల పట్టుదల ,మిత్రపక్షాల సహకారం, ప్రజల్లో వస్తున్న స్పందన చక్కగా ఉందనీ దీంతో బెంబేలెత్తిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తన ధన,అధికార బలంతో ఓట్లు కొనేందుకు తప్పుడు పద్ధతులు ఆలంబిస్తున్నాడనీ ఇలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాల పట్ల గ్రామాల్లోని కాంగ్రెస్ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి నిలువరించాలని నాగర్ కర్నూల్ కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్సీ కూచకుల్ల దామోదర్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అధికారుల్లో కూడా కొందరు నిజాయితీ నిబద్ధత కలిగి కొందరు ఉన్నవారనీ అలాంటి వారు చట్ట వ్యతిరేక చర్యల పట్ల విచారం వ్యక్తం చేస్తున్నప్పటికీ కొంతమంది ఒత్తిడి వల్ల వారు కూడా ఏమీ చేయలేకపోతున్నారనీ ప్రజాస్వామ్య రక్షణలో వారి నిస్సహాయతను అర్థం చేసుకొని మన కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలన్నారు. బిఆర్ఎస్ తప్పుడు విధానాలకు నాగర్ కర్నూల్ లో బహిరంగంగా భారీ ఎత్తున మద్యం తరలించడం, తెలకపల్లి మండలం బొప్పపల్లి గ్రామంలో ఎమ్మెల్యే కుమారుడే స్వయంగా డబ్బులు పంపిణీ చేస్తూ పట్టుబడటం వారి అక్రమ వ్యవహారాలకు ప్రత్యక్ష నిదర్శనం అన్న విషయం ప్రతి కార్యకర్త గుర్తించాలనీ దామోదర్ రెడ్డి అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ఈ నాలుగు రోజుల్లో మరెన్నో చేసేందుకు వారు పథకాలు రూపొందించుకుంటున్నారని అలాంటి వాటిని మనం సమర్థవంతంగా ఎదుర్కోవాల్సిన అవసరం ఉందన్నారు .ప్రజల అభిమానం కార్యకర్తల మనోబలం మనకు పుష్కలంగా ఉందనీ ఈ ఎన్నికల్లో అధికార పార్టీ అరాచకాలను అక్రమాలను ఎదుర్కొని కాంగ్రెస్ జెండాను ఎగరవేద్దాం అని కార్య కర్తలకు పిలుపునిచ్చారు. బి ఆర్ఎస్ ఎన్ని ఎత్తు జిత్తులు రెచ్చగొట్టే విధానలకు పాల్పడుతూ పోలీసుల అండతో ఇబ్బందులు పెట్టే దుర్మార్గపు ఆలోచనలతో ఉన్నార నీ తప్పుడు కేసులు పెట్టేందుకు పథకాలు రూపొందిస్తున్నారనీ ఈ విషయంలో కాంగ్రెస్ కార్యకర్తలు సంయమనం కోల్పోకుండా అధికార పార్టీ చట్ట వ్యతిరేక వ్యవహారాలను ఆధారాలతో ఎన్నికల జిల్లా అధికారి ,పరిశీలకులు, నాగర్ కర్నూల్ రిటర్నింగ్ అధికారులకు అందించేందుకు ప్రయత్నం చేయాలన్నారు.ప్రతి అంశాన్ని వీడియోగ్రఫీ ఫోటోగ్రఫీ చేయండనీ అధికారుల నంబర్లను ప్రతి కార్యకర్త తమ దగ్గర ఉంచుకొని సి విజిల్ యాప్ ను వినియోగించుకోవాలన్నారు. ప్రతి కార్యకర్త సంయమనంతో చట్టబద్ధంగా బిఆర్ఎస్ ఆగడాలను ఎదుర్కొని విజయం సాధిద్దాం అన్నారు.

సూర్య
www.suryaa.com



## అయిజలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం




**ఐజ మేజర్ న్యూస్ :** రాజ్యాంగం రాజ్యాంగ పరిషత్ యొక్క ఆమోదం పొందిన రోజు నవంబర్ 26 ను పురస్కరించుకుని జోగులాంబ గద్వాల్ జిల్లా అయిజ మున్సిపాలిటీలో భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర, అంబేద్కర్ విగ్రానికి పూలమాల వేసి ఆయన రచించిన రాజ్యాంగం గురించి గుర్తుచేసుకుని ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవాన్ని దండోరా జిల్లా సీనియర్ నాయకులు ఆంజనేయులు మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అంబేద్కర్ కలలు కన్న ప్రజాస్వామ్యం, అభివృద్ధి ఇంకా జరగలేదని, గ్రామాల్లో ఇంకా వివక్ష ఉందని రిజర్వేషన్ లో గెలుపొందిన కూడా పెత్తందారి వ్యవస్థ కొనసాగడం విచారించదగ్గ విషయమని చెప్పారు. ప్రజలు చైతన్యమై వాటిని నివారించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమములో ఎంఇఎఫ్ నాయకులు పులికల్ ప్రభాకర్, డాక్టర్ రాజు, సుబ్బన్న పియిటి, బుడగ జంగాల నాయకులు, మాజీ టిడిపి నాయకులు అంజిబాబు, బిఆర్ఎస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు మండల ప్రజాసంఘాలు నాయకులు, మల్లిఖార్జున గౌడ్, వీరన్న, సలీమ్ పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఇంటింటి ప్రచారం



**అడ్డాకుల మేజర్ న్యూస్:** మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. దేవరకద్ర నియోజకవర్గంలో ఆల వెంకటేశ్వర్ రెడ్డి చేసిన అభివృద్ధి పనుల గురించి ఓటర్లకు వివరించారు. ఈ నెల 30వ తేదీన జరిగే ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆల వెంకటేశ్వర్ రెడ్డికి మద్దతుగా కారు గుర్తుకు ప్రతి ఒక్కరు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రాజశేఖర్ రెడ్డి సతీమణి పెద్ద మునగాల చెడు సర్పంచ్ విజయలక్ష్మి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు ఆవుల సుజాత , మమత, లక్ష్మీ సరిత, శృతి రెడ్డి, ఫాతిమా బేగం, దేవేందర్ రెడ్డి, జహంగీర్ ఘోరీ, దాసరి శ్రీనివాస్ యాదవ్, చాకలి శ్రీనివాసులు, పురేందర్ రెడ్డి, దేవదానం, కరెంటుబాబు, రాములు యాదవ్, బారు యాదవ్, వడ్డే శ్రీనివాసులు,రాములు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి : ఎస్సై రాము



**మానవపాడు మేజర్ న్యూస్ :** ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ధైర్యంగా స్వేచ్ఛ గా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్సై రాము అన్నారు. ఆదివారం మండల పరిధిలోని జల్లాపూర్ గ్రామంలో ఎస్సై రాము ఆధ్వర్యం లో కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని ఎస్సై తెలిపారు .ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రజల్లో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించేందుకు ఎన్నికల శాంతియుత వాతావరణం లో జరిగేందుకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. పోలింగ్ సమయంలో కేంద్ర సాయుధ బలగాలు కీలక పాత్ర పోషిస్తాయని వారితో పాటుతమసిబ్బంది విధులు నిర్వహిస్తామని వివరించారు.

# సంక్షేమంలో మనమే నంబర్ వన్..

**- దివ్యాంగులందరికి వాహనాలను అందజేశాం**
**- మొబైల్ అసోసియేషన్, దివ్యాంగుల, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి నిరంజన్ రెడ్డి**



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** సంక్షేమం లో మనమే నంబర్ వన్ స్థానం లో ఉన్నామని మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. ఆదివారం మొబైల్ అసోసియేషన్ సభ్యుల, దివ్యాంగుల, ప్రైవేటు పాఠశాలల వేర్వేరుగా నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం లో మంత్రి నిరంజన్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చత్తీస్ ఘడ్, కర్ణాటక లోరూ: 200, మధ్య ప్రదేశ్ , గుజరాత్ లో రూ: 600 పింఛన్లు ఇస్తున్నారని,కానీ దగ్గర దివ్యాంగులకు 4016 ఇస్తూ అండగా నిలిచామన్నారు. మిగిలిన వారి కంటే మేము ఏ విషయంలో తక్కువ కాద ని అన్ని సందర్భాల్లో దివ్యంగులు నిరూపించారన్నారు. దివ్యంగులకు చాలా మందికి వాహనాలు అందచేయడం జరిగిందన్నారు. మీ సమస్యలు ఏమైనా ఇబ్బంది ఉంటే నా దగ్గరకు రావచ్చని, రాలేని వారు నా నెంబర్ కు ఒక మెసేజ్ పెట్టండి మీ సమస్య ను పరిష్కరిస్తానని మీ మీద ప్రేమ ఎల్లపుడు ఉంటుంద న్నారు .రాష్ట్ర పునర్నిర్మాణంలో మన వనరులు అన్నిటిని వాడుకుని రెండు సంవత్సరాలు కరోనా మూలంగా పోయిన కూడా మిగిలిన 7.5 ఏండ్ల కాలంలో వ్యవసాయం, ఆర్థిక పురోగతి, మిషన్ భగీరథ, ఐటి రంగాల్లో దేశం లో మొదటి స్థానములో తెలంగాణ మొదటి స్థానం లో ఉందన్నారు. రహదారులు, గుట్టలు, చెరువులు, కుంటలు, రిజర్వయర్ లో సాగునీళ్లు మినహా గుంట భూమి లేకుండా పచ్చగా వ్యవసాయం జరుగుతుందన్నారు. మనం పెట్టుకున్న గోల్ ఉందని, అందుకు తగ్గ ప్రణాళిక ఉందిని, అది మిగతా పార్టీలకు అన్నీ అర్థం కావని, తెలంగాణ ప్రభుత్వం తోనే అది సాధ్యమవుతుందన్నారు. మీరంతా ఉన్నత విద్యను చదువుకున్న వారు సమర్థులు కావాలా వద్దా అనేది మీ చేతిలో ఉందని, అది మీరు అర్థం చేసుకోవాలన్నారు. ఉమ్మడి పాలమూర్ జిల్లాలో వనపర్తి నియోజకవర్గం లో ఉన్నత విద్యావంతులు పాలనను అందించారని, అలాంటి ఉన్నత విద్యావంతులు ఎన్నుకున్న ప్రజలు ఉన్నారన్నారు. నిరంతరం తిరుగుతూ పనులు చేయడం వల్ల ప్రజల ఆదరణ ఏనలేనిదని మాజీ రాజ్యసభ



సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. మన నియోజకవర్గం లో 6 వేల మందికి పైగా దివ్యాంగులు ఉన్నారుమని ఆయన చెప్పారు. దివ్యంగులు పింఛన్ తీసుకునే స్థాయి నుండి పది మందికి ఉపాధి ఇచ్చే స్థాయికి ఎదగాలన్నారు. 5 రోజులు నిరంజన్ రెడ్డి కి సమయం ఇవ్వండి 5 సంవత్సరాలు మన కోసం పని చేస్తారన్నారు.కరోనా వల్ల దేశం మొత్తం స్థంబించినా ఒక్క తెలంగాణ రాష్టం లో మాత్రం వ్యవసాయం అగలేదన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మంత్రి కూతురు డాక్టర్ ప్రత్యుష, రీజనల్ అథారిటి సభ్యులు నాయకుడు శ్రీనివాస్ గౌడ్, మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్న పోలీస్ సిబ్బంది

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వల్లూరు క్రాంతి**



**గద్వాల మేజర్ న్యూస్:** ఎన్నికల్లో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది కి పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. ఆదివారం ఐ.డి.ఓ.సి సమావేశం హాల్ నందు పోలీస్ సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓట్లు వేయడాన్ని రిటర్నింగ్ అధికారి అపుర్వ్ చౌహాన్‌తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గద్వాల నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 162 పోలీస్ సిబ్బంది లో 74 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వినుయోగించుకున్నారని, ఆలంపూర్ నియోజకవర్గానికి మొత్తం 272 పోలీస్ సిబ్బంది లో 80 పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వినుయోగించుకున్నారని కలెక్టర్ తెలిపారు. మహబూబ్ నగర్ ,వనపర్తి, ఆలంపూర్, దేవరకద్ర ,కొల్లాపూర్,అచ్చంపేట, జడ్చర్ల నియోజకవర్గాల నుండి వచ్చిన వారు ఆయా పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటును వినియోగించుకున్నారని తెలిపారు. ఎన్నికల సిబ్బంది పోస్టల్ బ్యాలట్ ఓటింగ్ ప్రక్రియలో ఓటరు లిస్టులో పేర్లు చెక్ చేయడం, రిజిస్టర్ లో పేరు నమోదు చేయడం, ఇంకు వేయడం, బ్యాలెట్ బాక్స్ నందు బ్యాలట్ పేపర్ వేయడం కలెక్టర్ దగ్గర ఉండి పరిశీలించారు. పోలింగ్ రోజు ఎన్నికల నియమావళి ప్రకారం పోలీస్ సిబ్బంది విధులు నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అపుర్వ్ చౌహాన్ , ఎం.ఆర్.ఓ నరేందర్, జ్యోతి ,సరిత రాణి సిబంది తదితరలు పాల్గొన్నారు.

# యువతకు భవిష్యత్తు ఇవ్వడమే బిఎస్పీ పార్టీ లక్ష్యం

**- బహుజన సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వర్కటం జగన్నాథరెడ్డి**





**ఆత్మకూరు మేజర్ న్యూస్:** రాబోయే తరానికి మంచి భవిష్యత్తు ఇవ్వడమే బహుజన సమాజ్ వాది పార్టీ లక్ష్యమని మక్తల్ నియోజకవర్గ బిఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వర్కటం జగన్నాథరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఆదివారం ఖానాపురం గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో పలు రాజకీయ పార్టీలు ఓటుకు రేటు కడుతున్నాయని ఈ విషయాన్ని ప్రజలు గమనించి వారి ముందు తరాల భవిష్యత్తు నిర్మాణానికి పునాదులు వేసే బీఎస్పీ పార్టీని గెలిపించాలని కోరారు. బీఎస్పీ పార్టీ సిద్ధాంతం ప్రకారం యువత భవిష్యత్తు కోసం అనేక పథకాలను అమల్లోకి తెస్తుందని అందుకోసం కొన్ని సంవత్సరాలుగా నియోజకవర్గంలోని వి జె ఆర్ సంస్థ తరఫున విద్యార్థులకు ఎంతగానో తోడ్పడుతున్నానని తెలిపారు మక్తల్ నియోజకవర్గ బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వర్కటం జగన్నాథరెడ్డి తమ ఏనుగు గుర్తుపై ప్రజలు ఓటు వేసి భారీమెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి నాయకులు వీ జే ఆర్ సంస్థ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఓటు వేయండి



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలోని ఇస్రంపల్లి గ్రామంలో మహిళలు కార్యకర్తలు దేవరకద్ర ఎమ్మెల్యే అభ్యర్థి ఆల వెంకటేశ్వర్ రెడ్డి కి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అభివృద్ధి చేసిన్నాం కాబట్టి ధైర్యంగా ఓట్లు అడుగుతున్నాం. మా అభివృద్ధి ని చూసి ఓటు వేయాలని, కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర జడ్పిటిసి అన్నపూర్ణ శ్రీకాంత్, వైస్ ఎంపీపీ తుమ్మల సుజాత శేఖర్ రెడ్డి, ఇశ్రంపల్లి సర్పంచ్ శివరాజ్, ఇశ్రంపల్లి , కౌకుంట్ల మండల బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## నరేంద్ర మోడీ పథకాలే బిజెపిని గెలిపిస్తాయి



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండల కేంద్రంలో బిజెపి కి మద్దతుగా ఎస్సీ వాడలో శ్రీ మందకృష్ణ మాదిగ బలపరిచిన కరపత్రాన్ని ఇంటింటికి పంపిన కార్యక్రమంలోకే ఉదయభాను మండల ఉపాధ్యక్షులు చింతలపూడి నరసింహులు మండల దళిత మోర్చా నాయకులు శ్రీ కే మల్లయ్య బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సీను చెక్క నర్సింలు వార్డ్ మెంబర్ బాలచందర్ మిగతా కార్యకర్తలు పాల్గొన్నారు.

## బహుజన సమాజ్ పార్టీ ఇంటింటి ప్రచారం



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** బహుజన సమాజ్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే బహుజన ప్రజలు అభివృద్ధి సంక్షేమ పథకాలు పుష్కలంగా అందుతాయి అని బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ ముదిరాజ్ అన్నారు.నవాబుపెట మండలం పరిధిలోని వివిధ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేస్తూ ఏనుగు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు గడిచినా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంక్షేమం కోసం అభివృద్ధి కోసం ఏం నాయకులు పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ జిల్లా ఇంఛార్జి రామచంద్రయ్య వెంకటయ్య మహేష్ పాల్గొన్నారు.

## గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం : సర్పంచ్ స్వప్న కిషన్ రావు



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ మహిళలలు, కార్యకర్తలతో, ప్రచారంలో భాగంగా గడపగడపకు పర్యటించి, 6 గ్యారంటీల మేనిఫెస్టో గురించి ,కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించి, కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి, దేవరకద్ర కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జి. మధుసూదన్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌకుంట్ల మండల సర్పంచ్ స్వప్న కిషన్ రావు, కౌకుంట్ల మండల మహిళలు కార్యకర్తలు వార్డ్ నెంబర్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీని ఓడించి వామపక్ష, లౌకిక శక్తులను గెలిపించండి

## - సీఐటీయు జిల్లా అధ్యక్షులు ఏ వెంకటస్వామి




**ఐజ మేజర్ న్యూస్ :** అయిజ పట్టణంలో ఆదివారం జరిగిన హమాలీ యూనియన్ జనరల్ బాడీ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏ వెంకటస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని, లౌకికతత్వాన్ని ధ్వంసం చేసి ప్రజల మధ్య విద్వేషాలు సృష్టిస్తున్న బీజేపీని, దాని మిత్రపక్షలను ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగించి పేద ప్రజల పై భారాలు మోపుతున్న బీజేపీని ఓడించాలని కోరారు.బీజేపీ పాలనలో సమాజంలో ఆర్థిక సామాజిక అసమానతలు విపరీతంగా పెరిగాయని దీని వల్ల ప్రజల జీవన ప్రమాణాలు తగ్గాయని ఆవేదన వ్యక్తంచేశారు.అధికారంలోకి వస్తే బిసి ముఖ్యమంత్రిని చేస్తాం అంటున్న బీజేపీ, ఎందుకు కులగణన చేయడం లేదో ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు దేశం, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకుండ ఆర్థిక, రాజకీయ సంక్షోభాలు సృష్టించి ప్రజల భావోద్వేగాలతో చెలగాటం ఆడుతున్న బీజేపీ అత్యంత ప్రమాదకరమైనదని తెలిపారు,దర్యాప్తు సంస్థలను అడ్డం పెట్టుకొని తమకు మద్దతు ఇవ్వని తమ వెంట నడవని రాజకీయ ప్రత్యర్థులను వేధిస్తున్న బీజేపీ కి ఎందుకు ఓటయ్యాలని ప్రశ్నించారు, ప్రభుత్వ రంగ పరిశ్రమలను కార్పొరేట్ శక్తుల కు అప్పజెప్పి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా ఉన్నందుకు బీజేపీకి ఓటు అడిగే అర్హత లేదని విమర్శించారు. ఎన్నికల సందర్భంగా బీజేపీ నాయకులు తమకు అధికారం అప్పగిస్తే అయోధ్య దర్శనం ఉచితంగా చేయిస్తామని,ముస్లిం రిజర్వేషన్లు తొలగిస్తామని చెప్పడం మత విద్వేషాలు రెచ్చగొట్టడం లో ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యల పరిష్కారం లో లేదని విమర్శించారు. ఇలాంటి పెడపోకడలు తెలంగాణ సమాజం ఎన్నటికీ అంగీకరించదని దశాబ్దాలుగా అన్ని కులాలు మతాలు ఐక్యంగా ఉండి అధిపత్యానికి దౌర్జన్యానికి పీడనకు దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలు చెసిన ఈ గడ్డ ఇటువంటి విద్వేషాలను అంగీకరించదని అన్నారు. రాష్ట్రంలో సీపీఎం పోటీ చేస్తున్న 19 నియోజకవర్గలలో కార్మిక వర్గం సిపిఎం అభ్యర్థులకు మద్దతు ఇస్తుందని సీపీఎం ను గెలిపించి చట్ట సభలకు పంపాలని కోరారు విచ్చలవిడిగా వస్తున్న మద్యం ధన ప్రవాహాన్ని తట్టుకొని ప్రజా సమస్యలే అజెండాగా పోరాడుతున్న సీపీఎం అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం అభ్యర్థులు గెలిస్తే కార్మిక వర్గ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు.కమ్యూనిస్టులు లేని చట్టసభలు ఉహించలేమని వ్యక్తిగత విమర్శలకు తావు లేకుండా ప్రజా సమస్యలపై పాలకులను ప్రశ్నించే సీపీఎం నాయకులను చట్టసభలకు పంపాలని కోరారు, బీజేపీని దాని మిత్రపక్షలను ఓడించే శక్తులకు తమ మద్దతు ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో హమాలి యూనియన్ జిల్లా అధ్యక్షులు ఈశ్వర్ నాయకులు రాముడు, తిరుమలేష్, మద్దిలేటి, పరశురాముడు, వీరేష్, చిన్న నరసింహ, నాగరాజు, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

# శాసన సభ ఎన్నికల సందర్భంగా క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు గల గ్రామాలలో కేంద్ర బలగాల ఫ్లాగ్ మార్చ్



**ఇటిక్యాల మేజర్ న్యూస్.** ఎన్నికల కోడ్ నియమావళి, ఓటు ప్రాదాన్యత, ఎలాంటి ప్రలోబాలకి ప్రభావితం కాకుండా ఓటు వేయడం పై పోలీస్ కళా బృందం ద్వారా ఆయా గ్రామాలలో అవగాహన జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ రితిరాజ్ %ఖూ% ఆదేశాల మేరకు కొదండపురం పోలీసుల అధ్వర్యంలో %జూ్రాఖీ% కేంద్ర బలగాలు, పోలీస్ కళా బృందం సభ్యులతో కలసి ఈ రోజు క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు ఉన్న షేక్ పల్లిగ్రామంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఫ్లాగ్ మార్చ్ అనంతరము గ్రామా%శీ%లో పోలీస్ కళాబృందం ద్వారా ప్రజలకు %జ% - విజిల్ యాప్ గురించి యువకులకు ఎన్నికల కోడ్ నియమాలు , ఓటు హక్కును ఏలాంటి ప్రలోబాలకి లోనూ కాకుండా వినియోగించుకోవడం పై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు, కళా బృందం వారు మాట్లాడుతూ ఈ నెల 30వ తేదిన జరుగబోయే శాసన సభ ఎన్నికలను గ్రామాలలో ఫ్రీ అండ్ ఫేర్ గా జరిగేందుకు ప్రజలు పోలీస్ వారికి సహకరించాలని, ఎన్నికల కొడ్ అమల్లో ఉన్నందున గ్రామ ప్రజలందరూ ఎన్నికల కోడ్ నియమావళిని పాటించాలని, గ్రామం లో ప్రశాంత వాతావరణంలో ఓటు ఉన్న ప్రతి ఒక్కరు ఎలాంటి ప్రలోబాలకు లోనూ కాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఎవరైన గొడవలు సృష్టించిన, సోషల్ మీడియాలో వ్యక్తిగత విమర్శలు చేసిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. గ్రామలలో ఎవరైన ప్రశాంత వాతావరణం ను చెడగొట్టి గొడవలు సృష్టించే వారి పై తగు చర్యలు తీసుకుంటామని అన్నారు .ఎవరైనా గ్రామంలో ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించి నగదు, మద్యం, కానుకలను బహుమతుల రూపంలో ప్రలోబపెట్టడం , భయబ్రాంతులకు గురి చేయడం, ఆస్తులను ధ్వంసం చేయటం, గొడవలు సృష్టించడం వంటివి చేస్తే పోలీసులు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అలాగే వాటిని ప్రజలు పోటో, వీడియోస్ తీసి తమ మొబైల్స్ లలో ప్లే స్టోర్ నుండి డౌన్ లోడ్ చేసుకొన్న %జ%- విజిల్ యాప్ లో అప్లోడ్ చేసి పిర్యాదు చేస్తే సంభందిత అధికారులు 100నిమిషాల లోపు చర్యలు తీసుకుంటారని అన్నారు. అలాగే విలువైన ఓటును ఎవ్వరు కూడ డబ్బులకు, మద్యానికి, ఇతర కానుకలకు ఆశపడి అమ్ముకోవద్దని, ఎవరైన ఓటు వేయమని ప్రలోబాలకు గురి చేస్తే పోలీసులకు గానీ, లేదా సంబంధిత పోటోలు, వీడియోలు %జ% విజిల్ యాప్ లో అప్లోడ్ చేస్తే సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకుంటారని అవగహన కల్పించారు.ఓటు యెక్క ప్రాముఖ్యతని గూర్చి పాట రూపంలో ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. అలాగే రైతులు, ఇతర వ్యాపారాలు చేసే వారు ఏవరు కూడ 50 వేల కు మించి నగదు రవాణా చేయవద్దని, ఎవరైన అంతకు మించి నగదు గాని, బంగారం గాని రవాణా చెస్తే వాటికి సంభందించిన రశీదులు, సేల్స్ బిల్లులు తమ వెంట ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బలగాలు,కళా బృంద%శీ% సభ్యులు పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మంత్రి నిరంజన్ రెడ్డికి మరోసారి అవకాశం ఇవ్వండి..

## - ఇంటింటీ ప్రచారంలో మంత్రి కూతురు తేజశ్విని



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంతో పాటు చేయడంతో పాటు అన్ని రకాల వసతులు, విద్యాలయాలు ఏర్పాటు చేసిన మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కి మరొకసారి అవకాశం ఇవ్వాలని మంత్రి కూతురు తేజశ్విని కోరారు. ఆదివారం ఎన్నికల ఇంటింటి ప్రచారంలో భాగంగా ఐదో వార్డులో గల వశ్య తాండాలో ప్రచార కార్యక్రమంను నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలో గల వశ్య తండా కు సరైన రోడ్డు మార్గం లేక చాలా ఇబ్బందులు పడిన సందర్భాలు ఉన్నాయని, అలాంటి రహదారికి శాశ్వత పరిష్కార మార్గాన్ని చూపడం జరిగిందని ఆమె గుర్తు చేశారు. ఈనెల 30వ తేదీన కారు గుర్తుపై ఓటు వేసి మంత్రి నిరంజన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె ప్రజలను విజ్ఞప్తి చేశారు.ఈ ప్రచారంలో కౌన్సిలర్ శాంతి రమేష్ , టౌన్ ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ రాజు నాయక్ , వార్డు అధ్యక్షుడు గోపాల్ నాయక్, వార్డు టిఆర్ఎస్ నాయకులు మన్యం నాయక్ ,గోవిందు నాయక్, రవీందర్ నాయక్, పూలు నాయక్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో బిజెపి రాజ్యం వస్తే అన్ని వర్గాల అభివృద్ధి

**-కల్వకుర్తి లో ఆచారిని గెలిపిస్తే అయోధ్య రాముని దర్శనం చేయిస్తా -నయా భారత్ నిర్మాణం మోదీ కే సాధ్యం**

**-ఆమనగల్లు ప్రజా దీవెన సభలో ఉత్తర్రపదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్**





ఆమనగల్లు, మేజర్ న్యూస్ నవంబర్ 26 : నయాభారత్ నిర్మాణం మోడీ ప్రభుత్వానికి సాధ్యమైందని తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే డబల్ ఇంజన్ సర్కార్ రావాలని డబల్ ఇంజన్ సర్కార్ వస్తేనే అన్ని వర్గాలు అభివృద్ధి చెందుతాయని ఉత్తర్రపదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అన్నారు. ఆదివారం ఆమనగల్లు అయ్యప్ప కొండ సమీపంలో కల్వకుర్తి బిజెపి అభ్యర్థి తల్లోజు ఆచారి కి మద్దతుగా ప్రజా దీవెన బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ యూపీలో 2017 కు ముందు మైనింగ్, పశు, క్రైమ్ మాఫియా రాజ్యమేలిందన్నారు. తదనంతరం యోగి నేతృత్వంలోని బిజెపి సర్కార్ అధికారంలోకి వచ్చిన వెంటనే మాఫియా రాజ్యాన్ని భూస్థాపితం చేశామన్నారు. ఆచారిని గెలిపిస్తే అయోధ్య రామున్ని ఉచితంగా దర్శనం చేయిస్తానని ఇందు కోసం రైళ్లను బుక్ చేస్తామన్నారు. యూపీలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరున్నర సంవత్సరాలలో 6. లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. అదేవిధంగా 1, కోటి 61 లక్ష మంది నిరుపేదలకు ఉపాధి కల్పించడం జరిగిందన్నారు. 55 లక్షల పేదలవారికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద లబ్ధి చేకూర్చామన్నారు. 1 కోటి 75 లక్షల మందికి ఉజ్వల యోజన కింద ఉచితంగా గ్యాస్ కలెక్షన్లు అందజేశామన్నారు. 3 కోట్ల మందికి మరుగుదొడ్లు కట్టించిన ఘనత తమదే నన్నారు. కులమతాలకతీతంగా అన్ని వర్గాలను కలుపుకుంటూ సుపరిపాలన అందిస్తున్నామన్నారు. తెలంగాణలో కూడా బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇలానే అభివృద్ధి చేస్తామని చెప్పుకొచ్చారు. దేశంలో వివిధ రాష్ట్రాల్లో ఉన్న బిజెపి ప్రభుత్వాలలో ప్రజలు సుఖ సంతోషాలతో ఎంతో అభివృద్ధి చెందారన్నారు. కేంద్ర నిధులను తెలంగాణ రాష్ట్రానికి పంపిస్తే ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయన కుటుంబ సభ్యులు ప్రజలకు తెలపడం లేదన్నారు. ప్రజలకు పన్నుల పేరిట తీవ్ర ఇబ్బందులకు కురిచేస్తున్నారన్నారు. కల్వకుర్తిలో ఆచారిని గెలిపిస్తే కుల మతాలకు అతీతంగా అభివృద్ధి పథకాలు అందిస్తామన్నారు. నవంబర్ 26న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని మొదలుపెట్టిన దినమన్నారు. ఆయనకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నానన్నారు. ఇదే రోజు తీవ్రవాదులు దాడులు చేసిన రోజని గుర్తు చేశారు. ఆ దాడుల్లో ఎంతోమంది అమాయకులు చనిపోయారు. వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని దేవుని ప్రార్థిస్తున్నాను అన్నారు. ప్రస్తుతం ఉత్తర్రపదేశ్ రాష్ట్రంలో మత ఘర్షణలకు తావు లేదని అలాంటి వారిని బుల్డోజర్ తో అనిచివేస్తామన్నారు. నయా భారత్ నిర్మాణం దేశ ప్రధాని మోదీ కే సాధ్యమైందనీ అన్నారు. నయాభారత్ లో ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే వారిని విడిచిపెట్టబోమని ఆయన తెలిపారు. ప్రధానమంత్రి మోది దేశంలోని అన్ని రాష్ట్రాలలో జాతీయ రహదారులు ఐఐటి, మెడికల్ కాలేజీ ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేశారన్నారు, అందులో భాగంగా కల్వకుర్తి నియోజకవర్గానికి జాతీయ రహదారుల నిర్మాణానికి అధిక నిధులు మంజూరు చేశామన్నారు. కల్వకుర్తిలో కొత్తగా రైల్వే లైన్ సర్వే కొరకు నిధులు మంజూరు చేసిన మోదీ ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అవినీతి కుటుంబ పాలనతో కెసిఆర్ బిజీగా ఉన్నారని ఆయనకు ఇంటికి సాగనంపాలన్నారు. ఈ సమావేశంలో జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్, రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కండె హరిప్రసాద్, బిజెపి రాష్ట్ర జిల్లా తాలూకా నాయకులు శేఖర్ రెడ్డి, బండెల రామచందర్రెడ్డి, చిందం కృష్ణయ్య, రహమతుల్లా, రాంపాల్ నాయక్, గోరేటి నరసింహ, దుర్గాప్రసాద్, దుర్గయ్య, జానయ్య, కండేసాయి, కాసుల వెంకటేష్, దండు శ్రీను, రేడ్యా నాయక్, శ్రీకాంత్ సింగ్, సభావట్ రాందాస్ నాయక్, మట్ట వెంకటేష్ గౌడ్, చెక్కల లక్ష్మణ్, మేడిశెట్టి శ్రీధర్, శ్రీశైలం యాదవ్, విక్రమ్ రెడ్డి, కృష్ణ యాదవ్, విజయ్ కృష్ణ, కమ్మరి వెంకటయ్య తదితరు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి చేయూత



మంచాల మేజర్ న్యూస్ ( నవంబర్ 26) ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన పల్లాటి ప్రశాంత్ సాగర్ కుటుంబానికి తనతో పాటు నోముల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 7వ తరగతి వరకు చదుకున్న తన స్నేహితులు ఆదివారం ప్రశాంత్ సాగర్ కుటుంబాన్ని పరామర్శించి, రూ 32 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా తన స్నేహితులు మాట్లాడుతూ చిన్న వయసు లో మిత్రుడిని కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. తన కుటుంబానికి ఎళ్లవేళల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చింతకింది శంకర్, ఐ శ్రీకాంత్(సుల్తాన్) మంగళవారం నాగరాజు, మరియాల బాలకృష్ణ, నల్ల మహేష్, గంట శివ ప్రసాద్, నల్ల రంజిత్ కుమార్, ఎండి ఫాయాజ్, దండు ప్రవీణ్, ఐతరాజు భాను, నల్ల శివకుమార్, సిహెచ్ అంజనేయులు, వుట్ట శంకర్, కృష్ణ, పల్లాటి మధు, పల్లాటి ప్రశాంత్, చిమనమోని శ్రీకాంత్, ఐతరాజు శివ, అక్షయ్, కంబాలపల్లి వుష్ప తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే ఇబ్రహింపట్నం అభివృద్ధి



యాచారం మేజర్ న్యూస్(నవంబర్ 26):కాంగ్రెస్ తో నే ఇబ్రహింపట్నం అభివృద్ధి సాధ్యమవుతుందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఈ. సి శేఖర్ మామ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదిభట్ల లో శేఖర్ మామ తన కార్యకర్తలతో కలసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ అధికారంలో వేస్తే ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ వస్తే పేద బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి జరుగుతుందన్నారు. ఆరు గ్యారంటీ స్కీంలు పక్కగా అమలవుతాయని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలిండర్, రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ లభిస్తున్న ఆదరణ చూసి వివిధ పార్టీలోంచి నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ లో చేరడం అభినందించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నల్లవోలు లావణ్య పాండురంగారెడ్డి. పల్లె రజినీకాంత్. జమ్మ రాజు. శ్రీకాంత్. పల్లె బాబు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ విజయమే లక్ష్యంగా యువజన కాంగ్రెస్ పని చేయాలి





ఆమనగల్లు మేజర్ న్యూస్ నవంబర్ 26 కల్వకుర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ విజయమే లక్ష్యంగా యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పని చేయాలని యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు పీవీ శ్రీనివాస్ కోరారు. ఆదివారం ఆమనగల్లు మండలం రామ్ నుంతల డిఎంకె ఫంక్షన్ హాల్ లో కల్వకుర్తి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ సమ్మేళనం నిర్వహించారు. సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకుంటున్నారని రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యమని ఆయన పేర్కొన్నారు. అన్ని వర్గాలకు సంక్షేమాన్ని అందించే కాంగ్రెస్ 6 గ్యారంటీలకు ప్రజల్లో విస్తృత ప్రచారం నిర్వహించడంలో యువజన కాంగ్రెస్ కీలక పాత్ర పోషించి ముందుండాలని సూచించారు. కల్వకుర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ విజయం ఖాయమని విజయంలో యువజన కాంగ్రెస్ చురుకైన పాత్ర పోషించాలని ఆయన కోరారు. సమ్మేళనంలో కర్ణాటక ఎమ్మెల్యే గరప,కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి టిపిసిసి అధికార ప్రతినిధి నాగర్ కర్నూల్ జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, టిపిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి, ఉపాధ్యక్షులు వర్రపసాద్ రెడ్డి,రాష్ట్ర ఇంచార్జ్ ఖలీల్, జిల్లా అధ్యక్షులు రవికాంత్ గౌడ్ కల్వకుర్తి నియోజకవర్గం అధ్యక్షుడు అనిల్ గౌడ్ ఆమనగల్లు మాడుగుల కడ్తాల్ మండలాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ దళపతి జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ నవీన్ నాయక్ నాయకులు అభినవ్ ఇమ్రాన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మొండి గౌరెల్లిలో జోరుగా కొనసాగుతున్న చేయి గుర్తు ప్రచారం

**కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బడే కుమార్**



యాచారం మేజర్ న్యూస్ (నవంబర్ 26): మండల పరిధిలో మొండి గౌరెల్లి గ్రామంలో ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్రెడ్డి రంగారెడ్డి గెలువు కోసం గ్రామ పార్టీ అధ్యక్షుడు బడే కుమార్ ఆధ్వర్యంలో జోరుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆదివారం అనంతరం ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం పేద ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పి తొమ్మిది పర్యాయాలు మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం హయాంలో పేద ప్రజలకు న్యాయం జరిగిందన్నారు. మల్ రెడ్డి రంగారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికి ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. హస్తం గుర్తుకు ఓటు వేసి అభ్యర్థిని గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడెల్లి యాదయ్య. అశోక్ రెడ్డి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల సంక్షేమానికి కేసీఆర్ ప్రభుత్వం పెద్దపీట



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (నవంబర్ 26) : న్యాయవాదుల సంక్షేమానికి కేసీఆర్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని బార్ అసోసియేషన్ వేణుగోపాలరావు అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అంజయ్యయాదవ్‌ను బార్ అసోసియేషన్‌కు చెందిన కొందరు న్యాయవాదులు మర్యాద పూర్వకంగా కలిసి తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మాట్లాడుతూ.. న్యాయవాదుల సంక్షేమానికి రూ.100కోట్లను కేటాయించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వ సొంతమన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో న్యాయవాదుల పోరాటం మరువలేనిదని, న్యాయవాదులకు భవిష్యత్తులో మరింత అండగా నివాలని ఆకాంక్షించారు. ఈ విషయమై స్పందించిన అంజయ్యయాదవ్ న్యాయవాదులు ఎల్లప్పుడు న్యాయమార్గాన్ని ఎంచుకుంటారన్నారు. కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న పనులను మేధావులు కొనియాడుతున్నారని, ఇందులో భాగంగానే తమ మద్దతు తెలిపారన్నారు. న్యాయవాదులు జగన్‌మోహన్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, నాయకులు వంకాయల నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సమక్షంలో పార్టీలో చేరికలు



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని మంత్రి నివాస గృహంలో 19 వ వార్డు కు చెందిన నాయకుడు మురళి సాగర్ ఆధ్వర్యంలో గోనగండ్ల రవి కుమార్ నాయుడుతో పాటు 30 మంది బిజెపి నాయకులు మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ముందుగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## డిటిఎఫ్ ఆధ్వర్యంలో మద్యం పట్టివేత



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ఎక్సైజ్ డిటిఎఫ్ బృందం ఆధ్వర్యంలో ఆదివారం రోజు నాలుగు కాటన్ల మధ్యమును జిల్లా డిటిఎఫ్ అధికారులు డిటిఎఫ్ ఎక్సైజ్ సీఐ బానోత్ పటేల్ బృందం ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం ననసూరు, మాన్దొడ్డి మధ్య ముగ్గురు వ్యక్తులు రెండు బైకులపై నాలుగు కాటన్ ల మద్యాన్ని తీసుకు వెళు తుండగా దాడి చేసి పట్టుకోవడం జరిగిందని అలంపూర్ ఎక్సైజ్ సీఐ హనుమ నాయక్ తెలిపారు. పట్టుబడిన మద్యంపై బైకు వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందని సిఐ తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ ఐ మోగులప్ప సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌తోనే రాష్ట్రఅభివృద్ధి

### - ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాం రెడ్డి




**ఇటిక్యాల మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని ఎర్రవల్లి మండల కేంద్రంలో ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి రోడ్ షో లో పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పది సంవత్సరాల ముందుచూపు ఆలోచన కలిగిన వ్యక్తి అని అన్నారు. ఒకప్పుడు ఉమ్మడి పాలమూరు జిల్లా అంటేనే కరువు కాటకాలతో అల్లాడుతున్న ప్రాంతం బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పాలమూరు ఎటు చూసినా నీళ్ళు. పచ్చని పొలాలతో సస్యశ్యామలమైందన్నారు. రైతుల కొరకు రైతుబంధు రైతు బీమా వ్యవసాయానికి 24 గంటల నిరంతరాయంగా నాణ్యమైన ఉచిత విద్యుత్ రైతు రుణమాఫీ చెరువుల పునరుద్ధీకరణ. ఇలా ఎన్నో అభివృద్ధి పథకాలు ఏ రాష్ట్రం చేయని విధంగా తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ప్రచారంలో భాగంగాఅలంపూర్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు కి ఓటు వేసిఅత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం వెంకటరామిరెడ్డి సమక్షంలోబిజెపి కాంగ్రెస్ పార్టీల నుంచి 200 మంది బిఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్నేహ శ్రీధర్ రెడ్డి.రాగన్న.నారాయణ నాయుడు. తిమ్మప్ప. గోపి. కృష్ణ సాగర్. లోకా రెడ్డి. ఆయా గ్రామాల సర్పంచులు నాయకులు పెద్ద సంఖ్యలో

# బక్కొనికి బుక్కెడు బువ్వ, రెండు పెగ్గులు చాలు

### - 10 వేల ఎకరాలు అక్రమించిన సిఎం కెసిఆర్ - బిఆర్‌యస్‌కి మించిన పథకాలు ప్రవేశపెడతాం
### - మహబూబ్‌నగర్ రోడ్‌షోలో కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** పదేళ్ళుగా రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ ఓటమి భయంతో నేను బక్కోడిని అందరు నన్ను ఓడించాలని చూస్తున్నారు అంటు కొత్త డ్రామాలకు తెర లేపారని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మండి బడ్డారు. ఇన్నేళ్ళు అధికారాన్ని అడ్డం పెట్టుకొని రాష్ట్రవ్యాప్తంగా 10 వేల ఎకరాల భూమిని అక్రమించడమే కాకుండా లక్ష కోట్ల రూపాలయాలను దిగమింగారని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని క్లాక్‌టవర్ వద్ద నిర్వహించిన రోడ్‌షోకు ఆయన హాజరై ప్రసంగించారు. మహబూబ్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థి యెన్నం శ్రీనివాస్ రెడ్డికి మద్దతుగా నిర్వహించిన రోడ్‌షోలో రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా టిఆర్‌యస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పవనాలు వీచాయని ఈ తుఫాన్‌లో కెసిఆర్ కొట్టుకపోవడం ఖాయం అన్నారు. ఈ ఎన్నికల్లో ఓడిపోతున్నానే భయంతో ముఖ్యమంత్రి తాను బక్కొడిని అని అందరు కలిసి ఓడించేందుకు కుట్ర పన్నారని కొత్త నాటకానికి తేర లేపారని విమర్శించారు. వాస్తవానికి బక్కోడికి వాలసింది బుక్కెడు బువ్వ, రెండు పెగ్గులు ఇది అయితే సరిపోతుంది. కాని లక్షల కోట్లు దిగమింగి వేయిల ఎకరాలు ఆక్రమించి తాను బక్కొడిని అని ప్రజల ముందుకు రావడం హస్యాస్పదం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీలను ప్రకటించగానే చతికిల బడ్డ బిఆర్‌యస్ ప్రభుత్వం కాంగ్రెస్ పై తప్పుడు ప్రచారం మొదలు పెట్టింది అన్నారు. ఈ 6 గ్యారెంటీలు పథకాలే కాదు, అంతకంటే మంచి పథకాలను అమలు చేసే సత్తా కాంగ్రెస్‌కే ఉందన్నారు. రాష్ట్రంలో ముదిరాజుల సంఖ్య అధికంగా ఉన్న బిఆర్‌యస్ పార్టీ ఎక్కడకూడా ఒక్కచోట టికెట్ కెటాయించలేదు అని అదే కాంగ్రెస్ పార్టీ ముదిరాజు పోటీచేసేందుకు వీలుగా మూడు చోట్ల అవకాశం కల్పించడం జరిగింది అన్నారు. ముదిరాజ్ సామాజిక వర్గం ఎంతోకాలంగా డిమాండ్ చేస్తున్న బిసి డి నుండి బిసి ఎ కు మార్చాలనే డిమాండ్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తుందన్నారు. ముదిరాజ్‌లకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సముచిత స్థానం కల్పిస్తానని రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ నామినేటేడ్ పోస్టుల భాగంగా కార్పోరేష్ చైర్మన్, డైరెక్టర్ పదవిలలో ముదిరాజ్‌లకు ప్రధాన్యత కల్పిస్తామన్నారు. అదే విధంగా కుర్మ యాదవ్‌లు ఇతర కులాలకు చెందిన వారిని సైతం గుర్తించి అందిరికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. దేశంలో రాజకీయ కిష్టపరిస్థితులు ఉన్న కారణంగా కాంగ్రెస్ పార్టీ అవసరం ఎంతైన ఉంది అన్నారు. ప్రజల్లో నెలకొన్న అబద్రత భావాన్ని తొలగించడానికి కాంగ్రెస్ అగ్రనాయకులు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టి విజయవంతం చేశారని గుర్తు చేశారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆయన సోదరుడు కలిసి గత పదేళ్ళుగా పాలమూరును చెడబట్టి చేస్తున్న అరాచకాలను 10 మీటర్ల గోతు తవ్వి పాతర వేసేందుకు సిద్దంగా ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ మహబూబ్‌నగర్ జిల్లాలో పురాతన పిల్లలమర్రి చెట్టు విస్తరించినట్లు జిల్లాలో పార్టీ విస్తరించిందని తెలిపారు. అభివృద్ధి చాటున సోయిలేని సన్యాసి మంత్రి శ్రీనివాస్ గౌడ్‌ను ఓడించాలని ప్రజలను కోరారు. ఉమ్మడి జిల్లవ్యాప్తంగా 14 అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందడం ఖాయం అన్నారు. ఈ దిశగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పనిచేయవలసినందిగా కోరారు. టిఆర్‌యస్ ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్లు ఇస్తానని గతంలో ఇచ్చిన హామీ ఏమి అయిందని ప్రశ్నించారు. ప్రభుత్వంపై త్రీవ వ్యతిరేకత గుర్తించిన అధికార పార్టీ నాయకులు ఓటమి భయంతో కాంగ్రెస్ కార్యకర్తలపై దాడులకు దిగుతున్నట్లు ఆయన ఆరోపించారు. అయితే రాబోయేది ఇందిరమ్మ రాజ్యమని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయం అని తెలిపారు. ఏ ఒక్క కార్యకర్తపై చెయ్యి పడితే చర్మం ఒలచి చెప్పులు కొట్టిస్తానని హెచర్చించారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి యెన్నం శ్రీనివాస్ రెడ్డి 25 వేల భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రోడ్‌షో కార్యక్రమంలో అభ్యర్థి యెన్నం శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ రాధ అమర్, కాంగ్రెస్ నాయకులు ఉబేదుల్ల కొత్వాల్, యంపి వెంకటేష్, సంజీవ్ ముదిరాజ్, ఎం. సురేందర్ రెడ్డి, మీడియ ఇన్‌ఛార్జ్ బెనహర్, మైనార్టీ అధ్యక్షులు ఫయాజ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి అధికారంలోకి వచ్చిన వెంబడే బీమా ప్రాజెక్టు పూర్తి చేస్తాం

### - అమిత్ షా రాకతో మోడీ నినాదాలతో మక్తల్ సభ ప్రాంగణం



**మక్తల్, రూరల్ మేజర్‌న్యూస్:** మక్తల్ మండలంలోని గార్లపల్లి రోడ్డులో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మక్తల్ నియోజకవర్గం బిజెపి అధ్యక్షులు కర్నిస్వామి, ఆధ్వర్యంలో జరిగిన భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా కేంద్ర హెూం మంత్రి అమిత్ షా పాల్గొన్నారు. మక్తల్ అసెంబ్లీ బిజెపి అభ్యర్థి జలంధర్ రెడ్డి, నారాయణపేట అసెంబ్లీ బిజెపి అభ్యర్థి రతంగ్ పాండు రెడ్డి, కొడంగల్ అసెంబ్లీ బిజెపి అభ్యర్థి బంటు రమేష్, హాజరయ్యారు ఈ భారీ బహిరంగ సభను ఉద్దేశించి కేంద్ర హెూంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే భీమ ప్రాజెక్టును పూర్తి చేసి వ్యవసాయానికి సాగునీరు త్రాగునీరు అందిస్తామని నిరుపేద మహిళలకు సంవత్సరంలో నాలుగు సిలిండర్లు ఉచితంగా ఇస్తామని చదువుకున్న నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు. మక్తల్ నియోజకవర్గంను రెవెన్యూ డివిజన్ డిగ్రీ కాలేజ్ ని పూర్తి చేస్తామని అన్నారు. తెలంగాణలో అవినీతి పేరుకుపోయిందని కెసిఆర్ ను గద్దె దించే రోజులు దగ్గరలో ఉన్నాయని కెసిఆర్ ప్రభుత్వానికి కాంగ్రెస్ బీ టీమని కాంగ్రెస్‌లో గెలిచిన ఎమ్మెల్యేలు బిఆర్ఎస్‌లో చేరుతారని అన్నారు నారాయణపేట జిల్లాలో చేనేత కార్మికులకు అధికంగా ఉన్నందున టెక్స్టైల్ పార్క్ ఏర్పాటు చేస్తామన్నారు. కెసిఆర్ నిరంకుశ పాలనను అంతం కావాలంటే తెలంగాణ రాష్ట్ర ప్రజల ఉద్యమ ఆకాంక్ష నెరవేరాలంటే బిజెపి పార్టీకి ఓటు వేయాలన్నారు తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ఏర్పడ్డ తర్వాత తెలంగాణ ప్రజలందరికీ ఉచితంగా శ్రీరాముని దర్శనం చేపిస్తామన్నారు. మక్తల్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే బిజెపి పార్టీకి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కోలార్ యం.పీ మునిస్వామి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య, నారాయణపేట జిల్లా బిజెపి అధ్యక్షులు శ్రీనివాసులు, నారాయణపేట జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి ఉట్కూర్ భాస్కర్, మక్తల్ మున్సిపల్ చైర్మన్ పావని మల్లికార్జున్, వైస్ చైర్మన్ అఖిల రాజశేఖర్ రెడ్డి, కచ్వార్ యంపిటిసి బలరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు

